Let the mind manage the body
Que l'esprit gère le corps

**TELUGU**
**(Subject code No. P180)**

Index Number: ..............................................................................

# MAURITIUS EXAMINATIONS SYNDICATE

## Primary School Achievement Certificate Assessment

**October 2019**

**Time: 1 hour 45 minutes**

**INSTRUCTIONS TO CANDIDATES**

1. Check that this assessment booklet contains **9** questions printed on **16** pages.
2. Write your Index Number on the assessment booklet in the space provided above.
3. You should not use red, green or black ink in answering questions.
4. Write all your answers clearly in the assessment booklet.
5. Attempt **all** questions.

| Question | Marking | | | Revision | | | Control | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | Marks | | Sig | Marks | | Sig | Marks | | Sig |
| 1A | | | | | | | | | |
| 1B | | | | | | | | | |
| 2A | | | | | | | | | |
| 2B | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4A | | | | | | | | | |
| 4B | | | | | | | | | |
| 5A | | | | | | | | | |
| 5B | | | | | | | | | |
| 6 | | | | | | | | | |
| 7A | | | | | | | | | |
| 7B | | | | | | | | | |
| 8 | | | | | | | | | |
| 9 | | | | | | | | | |
| **Total** | | | | | | | | | |
| **Sig (HoG)** | | | | | | | | | |

© Mauritius Examinations Syndicate

**Question 1A (5 marks)**

**ఈ కింది బొమ్మల పేర్లు రాయండి.**



కుర్చీ

___________________________



___________________________




___________________________



___________________________



___________________________



___________________________





Please turn over this page

Marks

**Question 1B (5 marks)**


**కింది బొమ్మలను సరియైన వాక్యంతో జతపరచండి.**












అబ్బాయిలు సైకిళ్లు తొక్కుతున్నారు.

సీమ అంగడిలో మిఠాయిలు కొంటున్నది.

పిల్లి నిద్రపోతున్నది.

కేశవ ఇంకా కమల బస్సులో ప్రయాణం చేస్తున్నారు.

పంతులమ్మ పాఠం బోధిస్తున్నది.

సంజన డాక్టరు దగ్గరకు వెళ్లింది.

Marks

**Question 2A (10 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

**ఉదా:** ఇప్పుడు అమ్మ వంట ....................... .

| | |
|---|---|
| అ. చేస్తున్నాను | (ఆ.) చేస్తున్నది |
| ఇ. చేస్తున్నాం | ఈ. చేస్తున్నావు |

---

౧. అబ్బాయి కలం................. రాస్తున్నాడు.

| | |
|---|---|
| అ. లో | ఇ. తో |
| ఆ. ని | ఈ. కి |

౨. ................. ఐదో తరగతి చదువుతున్నది.

| | |
|---|---|
| అ. ఆమె | ఇ. మేం |
| ఆ. నీవు | ఈ. వాళ్లు |

౩. వాన కురుస్తున్నది. ................. మేం తోటలో కూర్చోవటంలేదు.

| | |
|---|---|
| అ. లేదా | ఇ. కాని |
| ఆ. కాబట్టి | ఈ. అంత |

౪. గత వారం సుజాత ఒక కొత్త సినిమా ....................... .

| | |
|---|---|
| అ. చూచు | ఇ. చూసేది |
| ఆ. చూస్తుంది | ఈ. చూసింది |

౫. కాలం ఎండగా ఉంటే మేం సముద్రతీరానికి ....................... .

| | |
|---|---|
| అ. వెళ్లేవాళ్లం | ఇ. వెళ్లి |
| ఆ. వెళ్తాం | ఈ. వెళ్తూ |



Please turn over this page

Marks

౬. అవి నా పుస్తకాలు. .................లో బొమ్మలు ఉన్నాయి.

అ. దీని ఇ. వాటి

ఆ. దాని ఈ. వీటి

౭. ఈ గౌను చాలా .................... ఉంది.

అ. అందం ఇ. అందమైనది

ఆ. అందమైన ఈ. అందంగా

౮. చీమ .................. ఏనుగు చాలా పెద్దది.

అ. ని ఇ. లో

ఆ. కన్న ఈ. తో

౯. "నీవు అమల పెళ్లికి ....................... రాలేదు?"

అ. ఎంత ఇ. ఎందుకు

ఆ. ఏమి ఈ. ఎవరు

౧౦. నేను రొట్టె తినిన ....................... పాలు తాగాను.

అ. తరువాత ఇ. వెనక

ఆ. ముందు ఈ. కూడా

Marks

**Question 2B (5 marks)**

**ఈ కింది ప్రతి వాక్యం పూరించటానికి సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్న చుట్టండి.**

౧. సీమ .................లో వార్తలు వింటున్నది.

అ. దీపాల ఇ. రేడియో

ఆ. గడియారం ఈ. ఫోను

౨. సంజీవ పుస్తకాలు చదవటానికి ....................... వెళ్లాడు.

అ. ఆసుపత్రికి ఇ. సంతకు

ఆ. అంగడికి ఈ. గ్రంథాలయానికి

౩. నా గౌను మీద పాలు పడ్డాయి. ఇప్పుడు అది ................. ఉంది.

అ. అశుభ్రంగా ఇ. అందంగా

ఆ. శుభ్రంగా ఈ. కొత్తగా

౪. “నాకు చాలా ................. వేస్తున్నది. నాకు అన్నం ఇవ్వండి!”

అ. దాహం ఇ. వేడి

ఆ. ఆకలి ఈ. కోపం

౫. వేగంగా ..................! కింద పడతావు.

అ. తినకు ఆ. చూడకు

ఇ. రాయకు ఈ. పరుగెత్తకు



Please turn over this page

**Question 3 (10 marks)**

**ఈ కింది పోస్టరు చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**మోకా తెలుగు బడి**

***విహారయాత్రకు వెళ్దాం!***

మీరు ఆరో తరగతి చదువుతున్నారా? రండి! మన బడి వార్షిక విహారయాత్రకు వెళ్దాం!

**విహారయాత్ర వివరాలు:**

- **తేదీ:** గురువారం 2019వ జులై 18న
- **బడినించి బస్సు బయలుదేరే సమయం:** 09 00 గంటలకు
- **బస్సు తిరిగి వచ్చే సమయం:** 16 00 గంటలకు
- **బస్సు టికెట్టు ధర** : 50 రూపాయిలు

**మీరు దర్శించే చోట్లు:**

- పాంప్లెముసజ్ తోట
- పోర్టు లూయి సంత




**ఈ కింది సామానులను మరచిపోకండి:**

- మీ ఆహారం
- తలదాచుకోటానికి ఒక టోపీ
- ఈతకొట్టటానికి బట్టలు

మధ్యాహ్నం గ్రాం బె సముద్రతీరానికి వెళ్తాం. అక్కడ భోజనం చేసి మీరు నీటిలో ఆడవచ్చు!

విహారయాత్రకు రావాలంటే మీ అమ్మనాన్నల అనుమతి తీసుకోండి!

శుక్రవారం 2019వ జులై 12 తేదీ వరకు ప్రధానోపాధ్యాయుడు - శ్రీ రామారావుగారికి మీ పేరు ఇవ్వండి.

౧. ఏ బడి ఈ పోస్టరు తయారు చేసింది? [1]

..............................................................................................

౨. ఏ తరగతి పిల్లలు ఈ విహారయాత్రకు వెళ్తారు? [1]

..............................................................................................

Marks

౩. విహారయాత్ర ఏ తేదీన జరుగుతుంది? [1]

........................................................................................

౪. బస్సు బడినించి ఎన్ని గంటలకు బయలుదేరుతుంది? [1]

........................................................................................

౫. బస్సు టికెట్టు ధర ఎంత? [1]

........................................................................................

౬. ఈ విహారయాత్రలో పిల్లలు దర్శించే ఒక చోటును పేర్కొనండి. [1]

........................................................................................

౭. విహారయాత్రలో పిల్లలకు కావలసిన రెండు సామానులను పేర్కొనండి. [2]

(౧) ..............................................................................

(౨) ..............................................................................

౮. పిల్లలు ఎక్కడ భోజనం చేస్తారు? [1]

........................................................................................

౯. విహారయాత్రకు వెళ్లాలంటే పిల్లలు ఎవరికి తమ పేరు ఇవ్వాలి? [1]

........................................................................................



Please turn over this page

Marks

**Question 4**

**కింది కథ శ్రద్ధగా చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**

గత శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు తేజా బడినించి ఇంటికి తిరిగి వచ్చాడు. ఇంటికి రాగానే, అతను టీ.వీ చూడసాగాడు. కొన్ని నిమిషాల్లోనే అతనికి నచ్చిన కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

కొంత సమయం తర్వాత అమ్మ అతనితో మాట్లాడటానికి వచ్చింది. అమ్మ గొంతు వింతగా ఉంది.

“తేజా, నా ఆరోగ్యం బాగాలేదు. నాకు జ్వరం వచ్చింది. నాకు గొంతు నొప్పి కూడా!” అంది అమ్మ.

“చింత పడకు అమ్మా! వెళ్లి విశ్రాంతి తీసుకో!” అని అమ్మకు చెప్పాడు తేజా.

కొన్ని నిమిషాల తర్వాత, తేజా నాన్న పనినించి ఇంటికి వచ్చాడు. భార్య ఆరోగ్యం బాగాలేదని తెలుసుకొని ఆయన చింతపడ్డాడు. కాని చింతపడటానికి అవసరం లేదు. ఇంకా డాక్టరు దగ్గరకు వెళ్లవలసిన అవసరం కూడా లేదు. తనకు కేవలం కొంచెం విశ్రాంతి కావాలి అని అమ్మ చెప్పింది. ఆ మాటలతో నాన్న కొడుకులకు కొంత ధైర్యం వచ్చింది.

“తేజా! మనం ఇల్లు శుభ్రం చేద్దామా?” అని అడిగాడు నాన్న.

“సరే నాన్నా” అన్నాడు తేజా. తనకు నచ్చిన కార్యక్రమం చూడలేకపోతాడని తేజా బాధపడ్డాడు. కాని దానికన్న అమ్మకు సహాయం చేయటం ముఖ్యం.

“నాన్నా! నేను పాత్రలు కడిగి గదులను శుభ్రం చేస్తాను. అంతలో దయచేసి మీరు ఇంటి ఆవరణ శుభ్రం చేసి, భోజనం తయారు చేయండి” అన్నాడు తేజా.

సమయం వ్యర్థం చేయకుండా, తేజా చీపురు తీసుకుని గదులను శుభ్రం చేశాడు. ఆ తర్వాత అతను పాత్రలు కడిగాడు. అంతలో నాన్న ఇంటి ఆవరణ శుభ్రం చేశాడు. తర్వాత ఆయన అన్నం ఇంకా రుచికరమైన చేపకూర తయారు చేశాడు. తన భార్యకు చేపకూర అంటే చాలా ఇష్టం అని ఆయనకు తెలుసు.

సాయంత్రం ఆరు గంటలకు ఇల్లంతా శుభ్రంగా ఉంది. వంటగదిలో భోజనం కూడా తయారయింది. నిద్రనించి లేచినప్పుడు అమ్మ అదంతా చూసి చాలా గర్వపడింది.

“నా కుటుంబం నన్ను ఎంతో బాగా చూసుకుంటుంది” అని సంతోషంగా అనుకుంది.

**Question 4A (5 marks)**

**సరియైన జవాబును సూచించే అక్షరానికి సున్నా చుట్టండి.**

౧. తేజా ఇంటికి తిరిగి రాగానే ....................................................... .

అ. అమ్మకోసం వెతికాడు ఇ. పడుకోటానికి వెళ్లాడు

ఆ. టీ.వీ చూడసాగాడు ఈ. తోట శుభ్రం చేశాడు

౨. అమ్మ ఆరోగ్యం బాగాలేదని తేజాకు ఎలా తెలిసింది?

అ. ఇల్లు శుభ్రం చేయాలి ఇ. అమ్మకు చేపకూర తినాలని ఉంది

ఆ. భోజనం ఇంకా తయారు కాలేదు ఈ. అమ్మ గొంతు వింతగా ఉంది

౩. భార్య ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని తేజా నాన్న .............................. .

అ. చింతపడ్డాడు ఇ. గర్వపడ్డాడు

ఆ. సంతోషపడ్డాడు ఈ. అలసిపోయాడు

౪. భోజనం చాలా బాగుంది అని ఎలా చెప్పవచ్చు? ఒక పదాన్ని ఎన్నుకోండి.

అ. రుచికరమైన ఇ. శుభ్రం

ఆ. ముఖ్యం ఈ. వింత

౫. అమ్మకు సహాయం చేయటానికి తేజా ........................ .

అ. డాక్టరును పిలిచాడు ఇ. పనికి వెళ్లాడు

ఆ. పాత్రలు కడిగాడు ఈ. టీ.వీ చూశాడు

Marks

**Question 4B (10 marks)**

**ఈ కింది ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి.**

౧. అమ్మ ఆరోగ్యం ఎందుకు బాగాలేదు? [1]

…………………………………………………………………………………

…………………………………………………………………………………

౨. అమ్మ గురించి చింతపడటానికి అవసరంలేదు. ఎందుకు? [1]

…………………………………………………………………………………

…………………………………………………………………………………

౩. టీ.వీ చూసే బదులు తేజా అమ్మకు సహాయం చేశాడు.

**తేజా ఎటువంటి అబ్బాయి? రెండు జవాబులకు సున్న చుట్టండి.** [2]

| | |
|---|---|
| ఓపికగలవాడు | మంచివాడు |
| సహాయపరుడు | నిజాయితీపరుడు |

౪. అమ్మకు సహాయం చేయటానికి నాన్న చేసిన ఒక పనిని పేర్కొనండి. [1]

…………………………………………………………………………………

…………………………………………………………………………………

**౫. కథలో జరిగినట్టు తర్వాతి వాక్యాలను క్రమంలో పెట్టండి. మీకోసం ఒక ఉదాహరణ చేయబడింది.** [3]

- తేజా నాన్న పనినించి ఇంటికి తిరిగి వచ్చాడు. [ ]
- తేజా బడినించి ఇంటికి తిరిగి వచ్చాడు. [1]
- తన ఆరోగ్యం బాగాలేదని అమ్మ తేజాకు చెప్పింది. [ ]
- తేజా అమ్మ విశ్రాంతి తీసుకున్న తర్వాత నిద్రలేచింది. [ ]

Marks

౬.(అ) కథ చివరిలో నిద్రనించి లేచినప్పుడు అమ్మ తన కుటుంబం గురించి ఎలా భావించింది?

.................................................................... [1]

(ఆ) ఆమె అలా భావించటానికి కారణమేమిటి?

....................................................................,......... [1]

**Question 5A (4 marks)**

**కింది పదాలను క్రమంలో పెట్టి సరియైన వాక్యం రాయండి.**

౧. కొంటుంది – ఒక – అక్క – వచ్చే వారం – కారు – కొత్త.

..............................................................................

..............................................................................

౨. వెళ్లారు – బాబమ్మతో – ఆసుపత్రికి – నాన్నగారు – మొన్న.

..............................................................................

..............................................................................

**Question 5B (6 marks)**

**కింది వాక్యాలను పూరించండి.**

౧. నేను ఆట ఆడిన తర్వాత ..................................................................

..............................................................................

౨. కుక్కను చూడగానే ......................................................................

..............................................................................

౩. నా దగ్గర డబ్బు లేదు కాబట్టి ..........................................................

..............................................................................

Marks

**Question 6 (10 marks)**

**ఈ కింది కథలోని ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. ప్రతి పదం ఒకే సారి ఉపయోగించాలి.**


| | | | | |
|---|---|---|---|---|
| అనుకున్నాం | కోసం | నిమిషాలు | చెట్టు | నిద్రలేచారు |
| చాలా | గది | నిద్రపోతున్నారు | కథలు | విన్నాను |

రాత్రి పది గంటలయింది. నేను నా ......................లో నా ఇంటిపని చేస్తున్నాను. అందరూ ............................ .

హఠాత్తుగా నేను ఒక పెద్ద శబ్దం ...................... . వెంటనే మా అమ్మనాన్నలు, తమ్ముడు ...................... . ఆ శబ్దం తోటనించి వస్తున్నది. తోటలో ఒక దొంగ ఉన్నాడని మేం ...................... . సమయం వ్యర్థం చేయకుండా మేమందరం అతని...................... వెతకటం మొదలుపెట్టాం.

నాకు ...................... భయం వేసింది. నేను దొంగలగురించి చాలా ...................... విన్నాను.

దాదాపు ఐదు ...................... తోటలో బాగా వెతికాం. కాని ఎవరూ కనపించలేదు. చివరికి తోటలో ఉన్న లీచి ......................నించి కొన్ని గబ్బిలాలు* ఎగిరిపోతున్నాయని చూశాం. అసలైన దొంగ ఎవరు అని అప్పుడే మాకు తెలిసింది!



*గబ్బిలాలు - bats

**Question 7A (5 marks)**

**కింద గీతలున్న పదాలను సరియైన రూపంలో రాయండి.**

౧. తరగతిగదిలో నాలుగు అమ్మాయిలు ఉన్నారు. ........................

౨. ఆ మనిషి ఆమెకు చూడటానికి వచ్చాడు. ........................

౩. ఆమె గదిలో ఒక పెద్దది బొమ్మ ఉంది. ........................

౪. నిన్న వాళ్లు పాటలు పాడతారు. ........................

౫. నేను బడినించి ఇంటికి వచ్చావు. ........................

**Question 7B (5 marks)**

**ప్రతి వాక్యం చివర ఇచ్చిన పదానికి సరియైన రూపం ఖాళీ స్థలంలో రాయండి.**

౧. అతని ........................ దెబ్బ తగిలింది. (చేయి)

౨. ఆ వార్త విని ........................ కోపం వచ్చింది. (వాళ్లు)


౩. పిల్లలు ఇంటికి ........................ వచ్చారు. (ఆలస్యం)

౪. నేను ........................ సినిమా కొత్తది. (చూచు)

౫. మా అమ్మ ఒక ........................ చీర కట్టుకున్నది. (తెలుపు)

**Question 8 (10 marks)**


**ప్రతి బొమ్మకు ఇచ్చిన పదాలతో ఒక వాక్యం రాసి ఒక చిన్న కథ రాయండి.**



నిన్న – వెళ్లు

..........................................................................................


..........................................................................................



హఠాత్తుగా – ఆగిపోవు

..........................................................................................


..........................................................................................



అప్పుడు – ఫోను చేయు

..........................................................................................


..........................................................................................



కొంత సమయం తర్వాత – మెకానిక్

..........................................................................................

..........................................................................................



చివరికి – సంతోషం

..........................................................................................

..........................................................................................

**Question 9 (10 marks)**

**ఈ కింది పదాల సమూహాన్ని ఉపయోగించి 100 పదాలలో ఒక వ్యాసం రాయండి.**

- దారిలో నడుస్తూ ఉండగా
- సంచి చూచు
- సంచిలోపల వ్యక్తి పేరు, ఫోను నంబరు
- తర్వాత మీరు ఏం చేశారు?
- చివరికి ఏం జరిగింది?

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

……………………………………………………………………………………………

Marks

**BLANK PAGE**